జెడ్‌పీఎం జయభేరి

40కిగాను 27 స్థానాల్లో విజయం

మిజోరంలో అధికార ఎంఎన్‌ఎఫ్‌కు పరాభవం.. సీఎం జోరంతంగా ఓటమి

కొత్త సీఎంగా లాల్‌దుహోమా!



› 6

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



దుమ్ములేపిన స్టాక్ మార్కెట్

సూచీల సరికొత్త రికార్డులు

సెన్సెక్స్ 1,384 పాయింట్ల ర్యాలీ

నిఫ్టీ 419 పాయింట్లు జంప్

› 9

మంగళవారం TUESDAY 5.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 160 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

మంగళవారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 5-41. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 12-37 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి తెల్లవారుజామున 3-37 వరకు. వర్జ్యం: ఉదయం 9-36 నుంచి ఉదయం 11-25 వరకు. రాహుకాలం: పగలు 2-53 నుంచి సాయంత్రం 4-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-46 నుంచి ఉదయం 9-30, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-49 నుంచి రాత్రి 11-40 వరకు. అమృతకాలం: రాత్రి 8-25 నుంచి రాత్రి 10-13 వరకు. కాలభైరవ జయంతి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




నూతనంగా ఎన్నికైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సోమవారం ఎర్రవల్లి నివాసంలో సమావేశమైన అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

# ప్రజా తీర్పును గౌరవిద్దాం

ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిద్దాం

కాంగ్రెస్ ఏం చేస్తుందో వేచిచూద్దాం

ప్రజాసేవకు పునరంకితం కావాలి

త్వరలో తెలంగాణ భవన్‌లో సమావేశం

అందులోనే శాసనసభాపక్ష నేత ఎన్నిక

బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు

నూతన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ప్రజా తీర్పును గౌరవిద్దామని, కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని కొత్తగా ఎన్నికైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధంగా జనవరి 16 వరకు మన ప్రభుత్వం కొనసాగే అవకాశం ఉన్నా ప్రజా తీర్పునకు అనుగుణంగా హుందాగా వ్యవహరించి తప్పుకున్నామని స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వచ్చిన నూతనంగా ఎన్నికైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలిచిన ఎమ్మెల్యేలను కేసీఆర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. ప్రజాతీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించి, ప్రజాసేవకు పునరంకితం కావాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిద్దామని, ఏమి జరుగుతుందో వేచి చూద్దామని కేసీఆర్ ప్రజాప్రతినిధులకు చెప్పారు. తెలంగాణ భవన్‌లో త్వరలో సమావేశమై నూతన శాసనసభాపక్షనేతను › 2వ పేజీలో



## ప్రతిపక్ష పాత్రను సమర్థంగా నిర్వర్తిద్దాం

పదేండ్లలో బీఆర్‌ఎస్ అద్భుతాలు సృష్టించింది

అంతేస్ఫూర్తితో కొత్త బాధ్యతను చేపడదాం

ఇకపై తెలంగాణభవన్‌లో అందుబాటులోఉంటా

త్వరలోనే బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం › 2

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

## అధినేత కేసీఆర్ వెంటే నడుస్తా

నేను పార్టీ వీడుతున్నానన్నది తప్పుడు ప్రచారమే

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్పష్టీకరణ

బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు: సునీతా లక్ష్మారెడ్డి › 2

• ఓవర్ టు ఢిల్లీ

# కాంగ్రెస్‌లో కుర్చీలాట

## ఇంకా తేలని ముఖ్యమంత్రి అభ్యర్థి.. ఢిల్లీకి చేరిన ఎంపిక వ్యవహారం

## ఏకవాక్య తీర్మానంతో నిర్ణయం బాధ్యతను ఖర్గేకు అప్పగించిన సీఎల్పీ

సీఎం పదవికి ఇద్దరు ముగ్గురు నాయకుల పోటీ

సీఎల్పీ సమావేశంలో నేతల వాదోపవాదాలు

'రేవంత్ సీఎం' లీకులపై సీనియర్ల ఆగ్రహం

రేవంత్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర

తామేం తక్కువని అధిష్ఠానం దూతలకు ప్రశ్న

సీనియర్ల బుజ్జగింపుల్లో ఏఐసీసీ పరిశీలకులు

సోమవారం రాత్రి ఢిల్లీకి బయల్దేరిన డీకే, నేతలు

రాజ్‌భవన్‌లో ప్రమాణానికి అధికారుల ఏర్పాట్లు

కాంగ్రెస్ నిర్ణయం వెలువడకపోవడంతో వాయిదా



హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): సీఎం అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్‌లో హైడ్రామా కొనసాగుతున్నది. సీఎం అభ్యర్థిత్వంపై సోమవారం మధ్యాహ్నం వరకు తుది నిర్ణయం వెలువడుతుందని, రాత్రికి ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రచారం జరిగింది. కానీ ఇదేదీ జరగలేదు. హోటల్ ఎల్లాలో సోమవారం ఉదయం జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం ఎవరనేదానిపై నిర్ణయం తీసుకుంటారని అందరూ భావించారు. కానీ, సీఎం అభ్యర్థి ఎంపిక బాధ్యతను అధిష్ఠానానికి అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానంతో సమావేశం ముగిసింది. దీనిపై సోమవారం సాయంత్రం వరకు అధిష్ఠానం నిర్ణయం వెలువడుతుందని, రాత్రికి రాజ్‌భవన్‌లో సీఎంతోపాటు ఇద్దరు డిప్యూటీ సీఎంల ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రచారం జరిగింది. ఇది కూడా జరగలేదు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు నేతలంతా అధిష్ఠానం నిర్ణయం కోసం సాయంత్రం వరకు ఎదురుచూశారు. తీరా సాయంత్రానికి సీఎం అభ్యర్థి ఎంపికను వాయిదా వేస్తున్నట్టు సమాచారం అందింది. దీంతో నేతలంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**హస్తినకు చేరిన వ్యవహారం**

సీఎం ఎంపిక వ్యవహారం చివరికి ఢిల్లీకి చేరింది. సీఎం పోస్టు కోసం ఇద్దరు ముగ్గురు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో నిర్ణయం తీసుకోవడం ఆ పార్టీకి కత్తి మీద సాములా మారిందని సమాచారం. దీంతో సీఎల్పీ భేటీలో తీసుకోవాల్సిన నిర్ణయం.. ఢిల్లీకి చేరింది. కీలక నేతలను ఢిల్లీకి రావాలని అధిష్ఠానం ఆదేశించింది. దీంతో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, › 3వ పేజీలో

### భేటీలో పీటముడులు

నేను ఖాళీగా అయినా ఉంటాను కానీ స్పీకర్ పదవి నాకు అవసరం లేదు.
.. ఇది దుద్దిళ్ల మాట

ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తే.. నాకు ఒక్కడికే ఇవ్వాలి. నాతోపాటు ఇంకెవరికి ఇచ్చినా ఒప్పుకొనే ప్రసక్తే లేదు.
... తేల్చిచెప్పిన భట్టి

రేవంత్‌కు తప్ప సీఎం పదవి ఎవరికి ఇచ్చినా ఓకే.
..ఉత్తమ్ తేటతెల్లం

సీతక్కకు ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తే బాగుంటుంది.
..అధిష్ఠానానికి రేవంత్ సూచన

సీతక్కకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తే ఊరుకునేది లేదు.
.. సీనియర్ నేతల వార్నింగ్



శిక్షణ విమానం కూలి ఇద్దరి దుర్మరణం

మృతుల్లో ఒకరు పైలెట్, మరొకరు ట్రైనీ పైలెట్

మెదక్ జిల్లా రావెల్లి శివారులో ప్రమాదం › 3




## సింగరేణిలో 27న ఎన్నికలు

ఆ రోజే ఓట్ల లెక్కింపు, ఫలితాలు

కేంద్రం షెడ్యూల్ విడుదల › 5



## జనగామ జడ్పీ చైర్మన్ హఠాన్మరణం

గుండెపోటుతో మృతి చెందిన పాగాల సంపత్‌రెడ్డి › 5

తెలంగాణ ఉద్యమంతో గుర్తింపు

పార్టీ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి

## ఎంపీసీ చదివినా డాక్టర్ కావొచ్చు!

నీట్ యూజీ దరఖాస్తుకు చాన్స్ కల్పించనున్న ఎన్‌ఎంసీ › 5



భారీ వర్షాలతో జలమయమైన చెన్నై విమానాశ్రయం

# మిగ్‌జాం.. వర్ష బీభత్సం

తుఫాన్ ధాటికి తమిళనాడు, ఏపీ అతలాకుతలం

చెన్నైని ముంచెత్తిన వాన.. రోడ్లపైకి భారీగా వరదనీరు

కొట్టుకుపోయిన కార్లు.. జనజీవనం అస్తవ్యస్తం

నీటమునిగిన రన్‌వే.. నిలిచిన విమాన రాకపోకలు

నేడు ఉదయం ఏపీలో తీరం దాటనున్న తుఫాన్ › 6

### 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

మరో 12 జిల్లాల్లో భారీ వర్ష సూచన

2రోజులపాటు తెలంగాణలో వానలు

వాతావరణ కేంద్రం హెచ్చరిక

# గ్రాంట్‌లో కోతలు!

తొలి 7 నెలల్లో ఇచ్చింది 9 శాతమే

తెలంగాణపై మోదీ సర్కారు వివక్ష

బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధుల వరద

గుజరాత్‌కు అంచనాకు మించి సాయం

మిగిలిన రాష్ట్రాలకు అరకొరగా నిధులు

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రెక్కలను విరిచేందుకు ప్రయత్నిస్తున్నది. రాష్ట్రంపై ఆది నుంచి ఆర్థిక వివక్షను కొనసాగిస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తున్న తెలంగాణను అడుగడుగునా వేధిస్తున్నది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తున్న మోదీ సర్కారు.. తెలంగాణకు చట్టబద్ధంగా రావాల్సిన నిధులను సైతం › 2వ పేజీలో



## లోక్‌సభ ముందుకు గిరిజన వర్సిటీ బిల్లు

ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి ప్రధాన్

రాష్ట్రంలోని ములుగులో ఏర్పాటు › 5


